స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 80 సంచిక : 24 29-5-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

షైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
డా॥ SK. మహమ్మద్ ఆలి

కేర్
సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
డా॥ ఆలూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి, MDS,
Asst. Professor Endodontics
ఫోన్ : 2303300

### మంత్రివర్గ కూర్పులో

# చక్రం తిప్పిన జగన్!

రాష్ట్ర మంత్రుల ఎంపికలో వైఎస్ జగన్ కీలక పాత్ర పోషించారు. ఎవరిని తీసుకోవాలి, ఎవరికి ఏ శాఖ ఇవ్వాలి అన్న చర్చలో జగన్ మాటే పైచెయ్యి అయిందని అంతరంగికులు చెప్తున్నారు. సాధారణ పరిస్థితులలో అయితే, కెవిపి రామచంద్రరావు వ్రాసి ఇచ్చిన జాబితాను పైపైన చూసి ఆమోదించడం వైఎస్ అలవాటు. గత ఐదేళ్లుగా అదే ఆనవాయితీ నడిచింది. మంత్రులు, ఎమ్మెల్యే టిక్కెట్లు, ఎమ్మెల్సీ ఎంపికలు, కార్పొరేషన్ పదవులు, అధికారుల బదలీలు, కాంట్రాక్టర్లకు టెండర్లు, ఎస్ఇజడ్‌లకు భూములు, చివరకు గాంధీ భవన్‌లో అటెండర్ ఎవరన్న నిర్ణయం కూడా కెవిపి ప్రమేయం లేకుండా జరిగేది కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. రాష్ట్రంలో ఏమి జరిగినా తనకు తెలిసే జరగాలని జగన్ కోరుకొంటున్నాడు. కుమారుడి కోరికను వైఎస్ కాదనలేదు. అడ్డం చెప్పలేదు. జగన్ మీద వైఎస్‌కు అంత మమకారం. ఎమ్మెల్యే టిక్కెట్ల సమయంలోనే జగన్ తన స్వంతం అనుకొన్న కొంతమందికి సిఫార్సు చీటీలు ఇచ్చారు. అయితే అది పరిమిత స్థాయిలో వుండడంతో పెద్దగా బయటపడలేదు. ప్రచారానికి రాలేదు. కానీ మంత్రిత్వాల ఎంపికలో మాత్రం జగన్ నేరుగా చర్చలలో పాల్గొనడంతో, దాపరికపు తెరలు తొలగిపోయాయి.



జెసి దివాకర్‌రెడ్డి తొలగింపు, చిత్తూరు జిల్లాకు చెందిన పీలేరు రామచంద్రారెడ్డి ఎంపిక జగన్ అభీష్టం ప్రకారమే జరిగాయని కాంగ్రెస్‌వాదులందరూ చెప్పుకొంటున్నారు.

2004 ఎన్నికలవరకు జెసి దివాకర్‌రెడ్డికి, వైఎస్‌కు ఉప్పులో నిప్పు. ఒకరితో ఒకరికి ఏ మాత్రం సరిపడేదికాదు. వైఎస్ రాజారెడ్డి బ్రతికి వున్నప్పుడైతే, ఈ వైరం రాయలసీమ ఫ్యాక్షన్ తరహాలో నడిచేది. దివాకర్‌రెడ్డి శత్రువులను రాజారెడ్డి చేరదీసేవాడు. కొంతకాలం పరిటాల రవితో కూడా రాజారెడ్డికి సంబంధాలు వుండేవి. రాజారెడ్డి మరణం తర్వాత, వైఎస్ అనంతపురం వ్యవహారాలలో అంతగా జోక్యం చేసుకోలేదు. తన మనుషులనుకొన్న వారిని మాత్రం దగ్గరకు తీసేవాడు. 2004 ఎన్నికల తర్వాత దివాకర్‌రెడ్డి వైఎస్‌తో రాజీ పడిపోయాడు. ఆయన మంత్రివర్గంలో బుద్ధిగా, ఒద్దికగా పనిచేశాడు. ఏ రోజూ వైఎస్ మాట ధిక్కరించలేదు. తమ మధ్య మనస్పర్ధలు మాసిపోయాయని అందరితో చెప్పేవాడు.

అయితే వైఎస్ కున్నంత విశాల హృదయం జగన్‌కు లేదు. తన తాత తరహాలో అనంతపురం జిల్లా మీద

తరువాయి 14వ పేజీలో

# ఆనంకు అన్నీ శుభశకునాలే!

**అయితే రాబోయే ఎన్నికల్లో జిల్లాలో పార్టీ అభ్యర్థులను గెలిపించే గురుతర బాధ్యత రామనారాయణ స్వీకరించక తప్పదు.**

ఆనం రామనారాయణరెడ్డి మరొకసారి మంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ పట్ల అచంచలమైన విధేయత ప్రదర్శించినందుకు ఆయనకు దక్కిన కానుక ఇది. రామనారాయణ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది ముచ్చటగా మూడోసారి. ఇరవై ఏళ్ల క్రితం ఎన్టీఆర్ మంత్రివర్గంలో ఒకసారి పని చేశాడు. మొన్న ఎన్నికలకు కొద్దిగా



ముందు వైఎస్ క్యాబినెట్‌లో చేరాడు. ఇది మూడవసారి.

ఈసారి జిల్లా కాంగ్రెస్ సమీకరణాల దృష్ట్యా చూస్తే రామనారాయణరెడ్డికి మంత్రిత్వం లభించడం కేవలం అదృష్టంగా భావించక తప్పదు. జిల్లా మొత్తం మీద నలుగురంటే నలుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. ఆరు స్థానాలలో పార్టీ ఓటమి చవిచూసింది. గెలిచిన వారిలో ఇద్దరు అన్నదమ్ములు, ఇద్దరు వియ్యంకులు. పార్టీ ఇంత దారుణంగా దెబ్బతిన్న పరిస్థితులలో ఆ బాధ్యత మోపకుండా, మంత్రిత్వంతో సత్కరించాడంటే, రామనారాయణరెడ్డి పట్ల ముఖ్యమంత్రి చాలా ఉదారంగా వ్యవహరించాడనే భావించాలి.

ఈసారి మంత్రి పదవి కోసం సర్వేపల్లి శాసనసభ్యుడు ఆదాల ప్రభాకరరెడ్డి కూడా గట్టిగానే ప్రయత్నం చేశారు. కానీ అదృష్టం కలిసి రాలేదు. ప్రభాకరరెడ్డి కంటే రామనారాయణరెడ్డి తనకు నమ్మకస్తుడన్న భావన ముఖ్యమంత్రిది. నలుగురు ఎమ్మెల్యేలున్న చోట ఇద్దరికి, అందులోనూ ఒకే కులానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇవ్వడం జరిగే పని కాదు కదా? దానితో ఆయనకు నిరాశ తప్పలేదు.

రామనారాయణరెడ్డికి ఈసారి అన్నీ శుభ శకునాలే. ఆరు నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేరు. రెండు తమ స్వంతం. దానితో దాదాపుగా జిల్లా మొత్తం మంత్రి పెత్తనం నడుస్తుంది. ముఖ్యమంత్రికి ఇష్టుడన్న పేరుంది కాబట్టి, జిల్లా అధికారులు ఆయన సేవలో తరించక తప్పదు. ఏమీ లేకుండానే నోటిబిర్రుతో పెత్తనం చేయడం ఆనం సోదరుల లక్షణం. జిల్లా

తరువాయి 4వ పేజీలో

శుభ ప్రారంభం
తేది 29-05-2009
సమయం ఉదయం 9గంటలకు



గౌరవాధ్యక్షులు
గౌ॥ శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు
నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే
ముఖ్యఅతిథులు
గౌ॥ శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు
రాష్ట్ర పురపాలకశాఖామాత్యులు
గౌ॥ శ్రీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి గారు
పార్లమెంటుసభ్యులు, నెల్లూరు
గౌ॥ శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డి గారు
జడ్పీఛైర్మన్, నెల్లూరు.
గౌ॥ శ్రీమతి నందిమండలం భానుశ్రీ గారు
మేయర్, నెల్లూరు కార్పొరేషన్
గౌరవ అతిథులు
గౌ॥ శ్రీ ముంగమూరి శ్రీధరకృష్ణారెడ్డి గారు
నెల్లూరు నగర ఎమ్మెల్యే
గౌ॥ శ్రీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి గారు
సర్వేపల్లి ఎమ్మెల్యే
గౌ॥ శ్రీ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గారు
ఉదయగిరి ఎమ్మెల్యే

ముఖ్యఅతిథులు
గౌ॥ శ్రీ కె. రాంగోపాల్ I.A.S గారు
జిల్లాకలెక్టరు, నెల్లూరు.
గౌ॥ శ్రీ టి. విజయకుమార్ I.A.S గారు
జాయింట్ కలెక్టరు, నెల్లూరు.
గౌ॥ శ్రీ బి. మల్లారెడ్డి I.P.S గారు
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నెల్లూరు.
గౌ॥ శ్రీ ఆనం జయకుమార్‌రెడ్డి గారు
జిల్లా ప్లానింగ్‌కమిటీ మెంబర్
గౌ॥ శ్రీ చాట్ల నరసింహారావు గారు
కార్పొరేటర్ మరియు సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్
గౌ॥ శ్రీ నేతాజీ సుబ్బారెడ్డి గారు
కరస్పాండెంట్, శ్రీ నేతాజీ (ఎంఎస్ఆర్)
ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, నెల్లూరు.

సిరి మల్టిప్లెక్స్
ఎసిసెంటర్, నెల్లూరు.
అందరికి ఇదే మా హృదయపూర్వక ఆహ్వానము

నడిచే విధానం గొప్పది... సాధించే లక్ష్యం ఉన్నతమైనది... గెలిచిన మార్గం విశిష్టమైనది...

అందుకే పదే పదే చెప్పినా... పదిసార్లు చెప్పినా...

ఇటు SSCలోగాని... అటు IIT-JEEలోగాని నెం.1 "రత్నం"



S.V. SARATHCHANDRA
HT. No. 17104483

## 2009 S.S.C. ఫలితాలలో... అత్యుత్తమ మార్కులు సాధించిన మా విద్యార్థులు

**580 / 600** — S.V. SARATHCHANDRA, HT. No. 17104483

| Marks | Name | H.T. No. |
|---|---|---|
| 574/600 | B. Meghana | 17101204 |
| 574/600 | V. Chandana | 17104798 |
| 573/600 | R.Vishal | 17111026 |
| 571/600 | Dheeraj Sai | 17105636 |
| 571/600 | Ch. Pragathi | 17105894 |
| 570/600 | Krishna Sai | 17104535 |
| 570/600 | Y.S.Sudarshan | 17106736 |

## 560 పైన మార్కులు సాధించిన మా విద్యార్థులు

| Marks | Name | HT. No. |
|---|---|---|
| 569/600 | N. KRUTHI | 17108281 |
| 569/600 | M. PAVAN | 17111071 |
| 566/600 | V.S. SUPRITHA | 17105640 |
| 566/600 | SADIYA | 17104200 |
| 565/600 | HIMAJA | 17103217 |
| 565/600 | KARTHIKEYA | 17104788 |
| 564/600 | SAI SUDHESH | 17105900 |
| 563/600 | ANUSHA | 17102877 |
| 562/600 | KARTHEEK | 17110759 |
| 562/600 | D. RESHMA | 17110832 |
| 562/600 | T. SRIVIDYA | 17104970 |
| 561/600 | D. GOUTHAM | 17108289 |
| 561/600 | P. NEELIMA | 17103797 |
| 561/600 | NAFEESA | 17107928 |
| 560/600 | BHAGYASRI | 17102801 |
| 560/600 | PRAVALLIKA | 17104252 |

500 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు **317**

| MATHS :100/100 | SCIENCE :100/100 |
|---|---|
| 32 | 15 |

## 550 పైన మార్కులు సాధించిన మా విద్యార్థులు

| Marks | Name | H.T. |
|---|---|---|
| 559 | Geetha | 17102237 |
| 558 | K. Vibitha | 17103761 |
| 557 | B. Sandeep | 17108207 |
| 557 | Rupadevi | 17103179 |
| 557 | Seshagiri | 17104517 |
| 556 | Sai Karthik | 17107913 |
| 555 | Pavan.D.V. | 17104996 |
| 555 | Sreedhari | 17104796 |
| 555 | G. Anjali | 17104282 |
| 554 | B.Hemasree | 17110956 |
| 554 | I. Vaishnavi | 17103769 |
| 554 | Nagarjuna | 17110802 |
| 554 | Yaswanth | 17111058 |
| 553 | M. Kalyani | 17110954 |
| 553 | P. Tejesh | 17110836 |
| 553 | Sravyasri | 17103183 |
| 553 | N.Bipinsai | 17104535 |
| 553 | Rahul Ram | 17104437 |
| 552 | R. Balamurali | 17106963 |
| 551 | Sanketh | 17106961 |
| 551 | S. Meena | 17103934 |
| 551 | Swathi | 17101752 |
| 551 | V.Anudeep | 17104276 |
| 551 | P.Sumanth | 17104882 |
| 550 | C.G. Bhavani | 17110833 |
| 550 | Ashika.k | 17106408 |
| 550 | Lokesh | 17107659 |

**అడ్మిషన్లు జరుగుచున్నవి**

లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించే విద్యార్థుల మానసిక ఆనందం కోసం ఆహ్లాదభరిత వాతావరణంలో పటిష్టమైన భద్రత కల్పిస్తూ, చక్కని వసతులతోపాటు మంచి పౌష్టికాహారం అందజేస్తుంది

**రత్నం రెసిడెన్షియల్ స్కూల్**
పెదతాపోలూరు, నెల్లూరు.
సెల్ : 9299999499,
9248048086, 9248048091.
6th to 10th class E.M.
(9th & 10th T.M. కలదు)
బాలికలకు A.C. హాస్టల్ కలదు

అద్వితీయమైన విజయాలు సాధించిన విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# రత్నం హైస్కూల్స్ నెల్లూరు

రెసిడెన్షియల్ : 9299999499
డే-స్కూల్ : 9246433466
9246433550

# చెత్తతో నిండిన కాలువలు!



నెల్లూరు నగరంలోని పలు మురుగు కాలువలు చెత్తాచెదారాలతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. చెత్త నిండిపోవడంతో మురుగు నీరు ప్రవహించే వీలులేక దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి.

## శుభ్రపరిచేదెప్పుడు?

ముఖ్యంగా మన్సూర్‌నగర్, విరాట్‌నగర్, ఫత్తేఖాన్‌పేట, టెక్కెమిట్ట, కోటమిట్ట తదితర ప్రాంతాలలోని కాలువలు నిండిపోయి వున్నాయి. ఎక్కడికక్కడ చెత్త, పనికిరాని వస్తువులు, వ్యర్థ పదార్థాలతో కాలువలు నిండిపోయి మురుగు నీరు ప్రవహించే వీలులేక, దోమలతో, దుర్గందం వెదజల్లుతూ అధ్వాన్నంగా వుంటున్నాయి. డ్రైనేజి వ్యవస్థను మెరుగు పరుస్తామని, కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తామని పాలకులు పదే పదే ప్రకటిస్తున్నా అవి కేవలం మాటలకే పరిమితం అవుతుండడంతో వర్షాకాలంలో నీరుపోయే దారిలేక ఇళ్లలోకి, రోడ్లపైకి రావడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మరోవైపు మురుగుకాలువలు ఆక్రమణలకు గురౌతుండడంతో పరిస్థితి తీవ్రతరం అవుతున్నది.



# ప్రమాదకరంగా మ్యానుహోల్స్!

నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి కోసం ఏర్పాటుచేసి వుండే మ్యానుహోల్స్ ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. నగరంలోని పలుచోట్ల ఈ మ్యానుహోల్స్ రోడ్డుపైన ఎత్తుగా వుంటుండడంతో వాహనాలపై వెళ్లేవారు ప్రమాదాలకు గురౌతున్నారు. రోడ్డుకు అడ్డంగా, పైకి కట్టివున్న వీటి

## రోజూ ప్రమాదాలే?

వల్ల పలువురు అస్వస్థత పాలవుతున్నా మునిసిపల్ అధికారులు, పాలకులకు మాత్రం ఏమీ పట్టడం లేదని వాహన దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కూటర్లు, ఆటోలు, బైకులు వీటికి కొట్టుకొని పడిపోతుండడం; కార్లు, బస్సులకు సైతం ఇబ్బందిగా పరిణమించింది. ఆర్టీసి, ట్రంకురోడ్డు, సొగతోట తదితర ప్రాంతాలలోని ప్రధాన రోడ్లపై ఎత్తుగా వుండే మ్యానుహోల్స్ వాహనాలపై వెళ్లే వారికి సంకటంగా మారాయి.

## మహానగరంలో మాయగాళ్లు!

మాయమాటలతో బంగారు నగలు దోచుకెళ్లడం ఇటీవల కాలంలో ఎక్కువయ్యింది. పోలీసులమంటూ పలువురి వద్ద నుంచి నగలు తస్కరించిన సంఘటనలు కోకొల్లలు. ఎంసెట్ పరీక్షలకు హాజరయ్యేందుకు కుమార్తెతో కలసి వచ్చిన కోవూరుకు చెందిన మహిళను మినీబైపాస్ రోడ్డులో పోలీసులమంటూ చెప్పి నగలు జాగ్రత్త చేసుకోమని చెబుతూ వాటిని దొంగిలించుకెళ్లారు. తర్వాత తేరుకొని చూసిన ఆమె లబోదిబోమంది. బాలాజీనగర్‌లోనూ ఏడు సవర్ల నగలు, ఆర్టీసి బస్టాండు

తరువాత 14వ పేజీలో



కంపోస్టు యార్డు స్థలంలో వెలసిన లేఔట్.

# కంపోస్టు యార్డును దురాక్రమిస్తున్నారు!

కాదేదీ దురాక్రమణకు అనర్హమంటూ నగరంలోని చెత్తాచెదారాన్ని వేయాల్సిన కంపోస్టుయార్డును సైతం దురాక్రమణదారులు ఆక్రమించేస్తున్నారు. ఇంత జరుగుతున్నా కార్పొరేషన్ పాలకులు, అధికారులకు చీమకుట్టినట్టైనా లేదు. అల్లీపురం వద్ద నెల్లూరు కార్పొరేషన్ అవసరాల కోసం పాత పాలకులు 159 ఎకరాల స్థలాన్ని కొనిపెట్టారు. నగరంలోని చెత్తాచెదారాన్ని గతంలో ఇప్పుడున్న చిల్డ్రన్స్‌పార్కు ప్రాంతంలో వేసేవారు. ఇక్కడ అందమైన పార్కు రూపుదిద్దుకొన్నాక అల్లీపురంలోని కంపోస్టుయార్డుకే నగరంలోని చెత్తాచెదారాన్ని తరలించక తప్పడం లేదు. ఇటీవల ఈ ప్రాంతంలోని స్థలాల రేట్లు విపరీతంగా పెరిగాయి. దీంతో రాజకీ

## కార్పొరేషన్ అధికారులు ఏమి చేస్తున్నట్లు?

యంగా బలమున్న వ్యక్తులు ఈ డంపింగ్ యార్డులోని 20 ఎకరాలు దురాక్రమించి చదునుచేసి లేఔట్లు వేసి అమ్మి పారేస్తున్నారు. 30 ఎకరాల్లో పెరిగివున్న కరతుమ్మ చెట్లను సైతం నరికి కొందరు అమ్ముకొంటున్నారు. ఇక్కడి మట్టి సత్తువ కలది కావడంతో దాన్ని సైతం ట్రాక్టర్లలో తరలించుకపోతున్నారు. ఎంతో విలువైన ఈ స్థలం నగరానికి ఐదు కిలోమీటర్ల దూరంలో వున్న నరుకూరు మెయిన్ రోడ్డు ప్రక్కనే వుంది. ఈ స్థలానికి వాచ్‌మెన్ వున్నట్లు నెలనెలా కార్పొరేషన్‌లో జీతం డ్రా చేస్తున్నారు. కానీ ఇక్కడ స్థలం దురాక్రమించినా, చెట్లు కొట్టుకొని అమ్ముకుంటున్నా, మట్టి తరలించుకపోతున్నా అడిగేవాడు; ఆపేవాడు లేకపోవడం బాధాకరం.



# కూరగాయల మార్కెట్‌లో ఇష్టారాజ్యం!

## షాపులు అమ్మేస్తున్నారు. కొత్తవి కట్టేస్తున్నారు.

నెల్లూరు ఎసి కూరగాయల మార్కెట్‌లో అవినీతి, అక్రమాలు, రౌడీయిజం రాజ్యమేలుతున్న విషయం నగరంలో అందరికీ తెలుసు. కానీ ఒక్క అధికారిగానీ, ప్రజాప్రతినిధులుగానీ ఇక్కడి పరిస్థితుల్లో మార్పు తెచ్చే ప్రయత్నమే చేయడం లేదు. కూరగాయల మార్కెట్‌లో నేటికీ తూకం సరిగ్గా తూయడం లేదు. ప్రశ్నించిన వినియోగదారులపై దూషణలపర్వం కొనసాగుతుంది. మార్కెట్‌లో వాస్తవానికి 134 దుకాణాలు వుండాల్సి వుండగా, దీనికి మూడింతలు వున్నాయి. వ్యాపారాలు చేసుకొనేవారు మార్కెటింగ్ శాఖకు అద్దె చెల్లించరు. 78 లక్షల మేర ఇక్కడి వ్యాపారులు సంవత్సరాలుగా బకాయి పడి వున్నా వసూలు చేసే దమ్ము ఏ అధికారికీ లేదు. మార్కెట్‌లో నిబంధనలకు వ్యతిరేకంగా ప్రొవిజన్, ఫ్యాన్సీ దుకాణాలు నడుస్తున్నాయి. వీటిని తొలగించే దిక్కులేదు. మార్కెట్‌లో దుకాణాలను కొందరు వ్యక్తులు లక్షలకు విక్రయించేశారు. ఈ విషయాన్ని పట్టించుకొన్న వారు లేరు. ఈ మధ్య మార్కెట్‌లో రహస్యంగా సరికొత్త నిర్మాణాలు జరిగిపోతున్నాయి. ఎవరు ఎందుకిలా చేస్తున్నారో అర్థంకాని పరిస్థితి. పాత ఎమ్మెల్యే అండదండలతో మార్కెట్‌లో వ్యాపారులు అందరిపై దాదాగిరి చేసేవారు. ప్రజారాజ్యం పార్టీ తరపున నగర ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రీధర్‌కృష్ణారెడ్డి రౌడీలను పెద్దగా పట్టించుకోరు. ఆయన కాస్త తీరిక చేసుకొని నెల్లూరు ఎసి కూరగాయల మార్కెట్‌లో పరిస్థితులు మారేందుకు కృషిచేస్తే ప్రజలంతా సంతోషిస్తారు. ఆయనకు జేజేలు పలుకుతారు.

